క్లుప్తంగా

ఘనంగా బోనాలు



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని మీదికొండ గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్యదైవమైన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కంఠమహేశ్వరస్వామికి బోనాలు, సాయంత్రం శ్రీ రేణుకా ఎల్లమ్మ పట్నాలు, రాత్రి ఎల్లమ్మ బోనాలు చేశారు. గౌడ కులస్థులు, మహిళలు, భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పొన్నం లక్ష్మణమూర్తిగౌడ్, ఉపసర్పంచ్ పొన్నం రంజిత్‌గౌడ్ మాట్లాడారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఉత్సవాలను ఈనెల 28 నుంచి 31 వరకు చేపడతామన్నారు. కాగా రాత్రి శ్రీ సురమాంబదేవి–కంఠమహేశ్వరస్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ–జమదగ్ని మహాముని కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి చిన్నగట్టయ్య, మాచర్ల శ్రీను, పొన్నం రాజు, రమేష్, అనీల్, మహేందర్, రాములు, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డుల పంపిణీ

లింగాలఘణపురం : మండల కేంద్రంలో ఒద్ది మల్లేశం ఆర్థికసాయంతో వీడీసీ ఆధ్వర్యంలో 20 మంది లేబర్ కార్డులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడారు. అర్హులందరూ కార్డు పొందాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బిక్షపతి, మాజీ సర్పంచ్ యాదగిరిస్వామి, నాయకులు వీరయ్య, మల్లేశం, రమేష్, అంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు కృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరికీ అవకాశం కల్పించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ : గడువు పెంచిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరికీ అవకాశం ఉండేలా జీరో సర్వీసుతో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దొడ్డిదారిన జరుగుతున్న అక్రమ బదిలీలను నివారించాలని డిమాండ్ చేశారు. చెక్ స్లిప్ బదిలీలకు అడ్డూఅదుపూల లేదని మండిపడ్డారు. నిరంకుశంగా జారీ చేసిన బదిలీల షెడ్యూల్‌లో అందరికీ అన్యాయం జరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఉపాధ్యాయులు ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలల్లోని అన్ని ఖాళీలుగా చూపించి అందరికీ బదిలీల్లో జీరో సర్వీసుగా పరిగణించి జీఓ 317 ప్రకారం ప్రకటించిన ఉమ్మడి జిల్లా సీనియారిటీ జాబితా ప్రకారమే బదిలీలు చేపట్టాలని స్పష్టం చేశారు.

భూమిని కాపాడాలి

జనగామ రూరల్ : జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని కబరస్తాన్ భూమిని కాపాడాలని కోరుతూ మహ్మద్ ఇస్మాయిల్ అనే వ్యక్తి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌లో సోమవారం వినతిపత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ వివరాలను మీడియాకు వెల్లడించారు. పెంబర్తిలోని సర్వే నంబర్ 482, 483ల్లోని 2.14 ఎకరాల భూమిని కబరస్తాన్‌కు ఉందన్నారు. కబరస్తాన్‌కు హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో ఆక్రమణకు గురౌతోందని తెలిపారు. ఆయన వెంట జహీర్, ఖలీల్, జహంగీర్, హైదర్, సలీం, తహీర్ బాయ్, మజీద్, మౌలానా తదితరులున్నారు.

ఆర్థికసాయం



జనగామ రూరల్ : మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన కీర్తి సిద్దులు ఇటీవల చెట్టుపై నుంచి పడి గాయాలపాలై అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం రూ.20 వేలు సాయం అందించారు. తొలుత సిద్దులును పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, వైకుంఠం, సాలమ్మ, అంజయ్య, ఉప్పలయ్య, ప్రసాద్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు వారాల భిక్షపతి (55) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈనెల 26న జనగామ–సూర్యాపేట రహదారిలో సింగరాజుపల్లి దుర్గ మాత ఆలయ సమీపంలో ఆయన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా మోటరు సైకిల్‌తో ఢీకొట్టడంతో గాయాలపాలయ్యాడు. అయన్ను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందాడని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్‌నాయక్ తెలిపారు.

బాపూజీకి ఘన నివాళి



జనగామ : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



జనగామ రూరల్ : పూలమాల వేస్తున్న ఎంపీపీ

జనగామ : పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అరుగుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, చాంబర్ అధ్యక్షుడు పోకల లింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, జయహరి, అశోక్, తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీలో కమిషనర్ రజిత ఉద్యోగులు నివాళులర్పించారు.

జనగామ రూరల్ : సమాజంలోని ప్రతిఒక్కరూ గాంధీజీ సూచించిన అహింసా మార్గంలో నడవాలని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హసీం, ఎంపీఓ సంపత్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎంపీపీ చిట్ల జయశ్రీ ఆధ్వర్యంలో పూలమాల వేసి మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ విజయ్ మనోహర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోనూ నివాళులర్పించారు. కంచనపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, అల్లిబిల్లి కృష్ణ, భాస్కర్ యాదవ్, తీజు, పుల్లయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి, సర్పంచ్, ఎంపీటీసీలు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పునఃనిర్మాణ దాత బైరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నివాళులర్పించగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భిక్షపతి, తీదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : రెవెన్యూ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి తహసీల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిర్దావర్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, వైశ్య సంఘం నాయకులు సదానందం, శ్రీను, మండల అధ్యక్షుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో వర్ధంతి నిర్వహించగా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

బచ్చన్నపేట : మండల కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

‘కంటివెలుగు’ ఆదర్శం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

● స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు : కంటివెలుగు కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కోరారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. అర్హులందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వాలని, శస్త్రచికిత్స అవసరమైన వారిని ఉన్నత శ్రేణి ఆస్పత్రులకు రెఫర్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏదునూరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కంటివెలుగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత బాలరాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవి, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, తహశీల్దార్ విమల, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఆర్ఐ శ్రీనివాస్, రచ్చ రవీందర్, డాక్టర్లు ఆంజనేయులు, రాజమౌళి, ప్రమీల, విజయ, వినోద్, సమ్రీన్ పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలో తహసీల్దార్ విమల అధ్యక్షతన 108 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత బాలరాజు, సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, పుట్ట అంజనీదేవి, ఎంపీటీసీలు కంకటి రవీందర్, జీడి ఝాన్సీ, నాయకులు భూక్య రమేష్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, రంగు రమేష్, రంగు హరీష్, వెన్నం మాధవరెడ్డి, బబ్బుల వంశీ, కార్యదర్శులు అజీజ్ పాషా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండలంలోని కొమ్ముగుట్ట చెందిన కుమారస్వామి, మల్కాపూర్‌కు చెందిన నాగారపు బాలకొంరయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి రూ.5 వేలు చొప్పున సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాలను ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు ఉమ్మగోని రాజు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల అసంతృప్తి



ప్రగతి నివేదిక వివరిస్తున్న ఏఈ లక్ష్మీ

కొడకండ్ల : గత సమావేశంలో వెలుగు చూసిన సమస్యలను పరిష్కరించకుండా, ఉన్నతాధికారులు కాకుండా కింది స్థాయి ఉద్యోగులు హాజరు కావడం పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం అధ్వాన్నంగా ఉంటున్న క్రమంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నోడల్ ఆఫీసర్‌ను సభ్యులు కోరారు. గత సమావేశంలో తెలిపిన విద్యుత్ సమస్యలను పరిష్కరించలేదని, 30 రోజుల ప్రణాళికలో కూడా పూర్తి పనులు చేయకుండా వదిలేశారని, ఏఈ కాకుండా సబ్‌ఇంజనీర్ హాజరు కావడం ఏంటని సభ్యులు నిలదీశారు. కొత్త గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని, ఆసరా ఫించన్లు అర్హులకు ఇవ్వాలని సభ్యులు కోరారు. మండలానికి రెగ్యులర్ ఎంపీఓను నియమించాలని కోరుతూ తీర్మాణించారు. ‘మన ఊరు–మన బడి’ కార్యక్రమంలో భాగంగా గుమ్ములబండతండ ప్రాథమిక, లక్ష్మక్కపల్లి యూపీఎస్ పాఠశాల్లో పనులు పూర్తి కాగా వాటిని ఫిబ్రవరి 1న ప్రారంభిస్తామని నోడల్ ఆఫీసర్ గ్రేస్ కేజీయా రాణి తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ సురేంద్ర నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

‘హాథ్ సే హాథ్’ విజయవంతం కావాలి



జనగామ : పూజలు చేస్తున్న జంగా, నాయకులు



జనగామ : దర్గాలో ప్రార్థన చేస్తున్న నాయకులు

జనగామ : ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర విజయవంతంగా ముగియడంతోపాటు ఫిబ్రవరి 6 నుంచి తలపెట్టిన ‘హాథ్ సే హాథ్ అభియాన్’ విజయవంతం కావాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్లు డాక్టర్లు రాజమౌళి, లక్ష్మీనారాయణ, నాయకులు ఎర్రమల్ల సుధాకర్, సత్యనారాయణరెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, మల్లేశం, రాందయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, తదితరులు దర్గా, గురుద్వార్, చర్చి, ఎల్లమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వంగాల మల్లారెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మార్క శ్రీనివాస్‌గౌడ్, ఎడమ కట్టమల్లు, బొల్లం చంద్రశేఖర్, చొక్కం రాములు, గూడెల్లి యాదగిరి, కోరుకొప్పుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్, రవిగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గోపు శౌరెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, గుగులోతు కొమురెల్లి, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సోమనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, నాయకులు రాజు, యాకేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షుడు చక్రాల రఘు, నాయకులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో, చర్చిలో సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మచారి, తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు అర్జుల అరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, ముదావత్ సంపత్ నాయక్, వగల బోయిన తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాలయంలో, కామారెడ్డిగూడెంలోని మజీద్‌లో పూజలు, ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాకీర్, నాయకులు సజ్జన్, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ : మండల కేంద్రంలోని లూర్దు మాతా చర్చిలో, చిల్పూరుగుట్ట బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో, వెంకటాద్రిపేటలోని మసీదులో కాంగ్రెస్ నాయకులు పూజలు, ప్రార్థనలు చేశారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, నాయకులు మర్రి దుర్గాప్రసాద్, తౌటి సునీల్, మహేందర్, లవన్‌కుమార్, ఏలియా, సుమన్, రాంచంద్రం, రాజేందర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో యువత కీలకం



మాట్లాడుతున్న ఎస్సై రమేష్‌నాయక్

దేవరుప్పుల : సమసమాజ నిర్మాణంలో యువత కీలకమని ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో సమాజంలోని రుగ్మతలు, రోడ్డు భద్రత, మూఢనమ్మకాలు, గంజాయి, తదితరాలపై సోమవారం రాత్రి నిర్వహించిన ప్రదర్శన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో యువత అత్యంత శక్తివంతమని చెప్పారు. తల్లిదండ్రుల కలలు సాకారం చేసే దిశలో చదువులోనే కాకుండా క్రీడలు, ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. అలాగే సమాజంలోని మూఢనమ్మకాలు, ఇతర అసాంఘీక కార్యకలాపాల నివారణలో భాగస్వాములు కావాలని చెప్పారు. మెరుగైన సమాజ నిర్మాణం దిశగా యువత అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ, తోటకూరి కిష్టయ్య, కళాజాత బృందం ప్రతినిధులు ఏఎస్సై నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, విక్రమ్‌రాజు, శ్రీనివాస్, చిరంజీవి, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ పరిశీలన

లింగాలఘణపురం : మండల కేంద్రంలోని కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ చిట్ల జయశ్రీ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత వెంకటేశ్, హెల్త్ సూపర్‌వైజర్ సురేశ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.కుందారం వద్ద ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ పంప్‌ను ఎంపీపీ ప్రారంభించగా సర్పంచ్ సుగుణ మైస రాములు, ఎంపీటీసీ రజిత ఉపేందర్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

జనగామ రూరల్ : పట్టణంలోని సూర్యాపేట రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులు నాసిరకంగా చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. డ్రైనేజీ నిర్మాణ పనులను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడారు. రోడ్డుకు శాశ్వత ప్రాతిపదికన చేపట్టిన సైడ్ కాలువ పనులు లోపభూయిష్టంగా సాగుతున్నాయని తెలిపారు. పనులు పూర్తి కాకముందే షాపు యజమానులు స్లాబ్ వేసుకుంటున్నారని చెప్పారు. ఈ క్రమంలో వర్షాకాలంలో చెత్తాచెదారం పేరుకుని ఇబ్బందులు పడతారని తెలిపారు. డ్రైనేజీకి హోల్స్ ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పనులపై మున్సిపల్ కమిషనర్, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బూడిద గోపి, చుంచు విజేందర్, కళ్యాణి, లింగం, లలిత, శ్రావణ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ, పాలిటెక్నిక్, లా కళాశాల ఏర్పాటు చేయాలి

జనగామ రూరల్ : జిల్లాలో ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్, లా కళాశాల ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జిల్లా నాయకుడు జోగు భాస్కర్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు సోమవారం వినతిపత్రం అందజేసింది. కార్యక్రమంలో జంపల సంతోష్, రాజశేఖర్, ఇటుకల శంకర్, తోటకూర అశోక్, రంజిత్, దిలీప్ పాల్గొన్నారు.

సమగ్ర చట్టం చేయాలి

చిల్పూర్ : వ్యవసాయ కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళపల్లి జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనార్దన్ మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి రూ.25 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా మోతె వెంకటయ్య, ఉపాధ్యక్షుడుగా బండారి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గునిగంటి తిరుమలేష్,, కోశాధికారిగా రచ్చ వెంకటయ్య నియమితులయ్యారు.

వేడుకగా ఆలయ ప్రతిష్ఠాపన



ఆలయంలో యజ్ఞం చేస్తున్న పండితులు, పాల్గొన్న భక్తులు

జనగామ : జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ మూలబావి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ రామనాథ స్వామి (శివ), గణపతి, సుబ్రహ్మణ్య, ధ్వజస్తంభ పరివార ఆలయాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సోమవారం వేడుకగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో మొదలుకొని గణపతి పూజ, పుణ్యావచనం, పంచగవ్య ప్రాశన, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, వాస్తు మండప, నవగ్రహ, దిక్పాలక మండపాలు, ఆరాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం విగ్రహాలకు జలాధివాసం, అనంతరం రుద్ర హోమం, శివ మూలమంత్ర హవనాలతో యజ్ఞాలను పూర్తి చేసి భక్తులకు మహదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమాల్లో టీటీడీ చతుర్వేద ఘనాపాఠి తిప్పావఝుల శాయికృష్ణ శర్మ, ఘనాపాఠి హరిశర్మ, శ్రీరాంభట్ల ఆదిత్యశర్మ, చల్లా విశ్వతేజ, పండితులు రాజేశ్వర్, కృష్ణకుమార్, శ్రీనివాస్, రాములు, ఆలయ కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, మల్లారెడ్డి, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పాశం శ్రీశైలం, ఝెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కళ్లెం నాగరాజు, హనుమారెడ్డి, యాదగిరి, కుర్రెముల రాంప్రసాద్, మైలారం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు అభినందన



కృష్ణప్రియను అభినందిస్తున్న నాయకులు

జఫర్‌గఢ్ : ఇటీవల జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియను కేజీకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని యాదగిరి, మండల అధ్యక్షుడు గద్దం రాజు ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన గౌడ కులస్తులు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం అభినందించారు. తొలుత అమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి కూడా మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మోడెం వెంకట్రాజం, మోడెం నాగరాజు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యం



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ రేణుక

దేవరుప్పుల : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పించేలా కార్యక్రమాలు చేపడుతోందని ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య తెలిపారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ భవన సముదాయంలో సెర్ప్, స్త్రీనిధి, చందన మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాటి సురేష్‌కుమార్, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జిలుకర వెంకన్న, వీఓ అధ్యక్షులు సంధ్య, మమత, సీసీలు వసంత, రాంచంద్రం, వీఓఏలు హేమలత, అండాలు, గంగరాజు, ఆస్మా, ప్రేమలత, అశ్విని, ఫాతిమా, సమ్మక్క, ట్రైనర్ నాగవెల్లి వినోద పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టల పంపిణీ

తరిగొప్పుల : సేంద్రియ పంటలను ప్రోత్సహించేలా లోడీ సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో మండలంలోని వెంకట్‌తండా రైతులకు సోమవారం లింగాకర్షక బుట్టలు, పసుపు ప్లేట్లతోపాటు నీమ్ ఆయిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడారు. రైతులు ఆరోగ్యానికి హానికరమైన రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాఫ్ కనకం రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం అప్పగింత

లింగాలఘణపురం : మండలంలోని కళ్లెం–ఏనెబావి గ్రామాల శివారులోని టెక్స్‌టైల్ పార్క్ వద్ద సుమారు రూ.4.50 కోట్లతో మంజూరైన 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి టీఎస్ఐఐసీ నుంచి ట్రాన్స్‌కోకు ఎకరం స్థలాన్ని సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడీ వంశీ, సివిల్ ఏడీ హుస్సేన్ స్థలాన్ని పరిశీలించారు. టీఎస్ఐఐసీ ఏఈ ఏలోజు ఆధ్వర్యంలో ఎకరం స్థలానికి కొలతలు నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. త్వరలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు హుస్సేన్ తెలిపారు.

‘అక్రమ కేసులు దుర్మార్గం’

తరిగొప్పుల : గిరిజనుల ఆరాధ్యమైన సేవాలాల్ మహారాజ్, భవానీ మాత ఆలయాలను నిర్మించాలని యత్నించిన గిరిజనులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాలుబాయితండా శివారులో తలపెట్టిన భవానీ మాత ఆలయ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించి రూ.5 వేలు విరాళం అందజేసి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో అమాయకులపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, పార్లమెంట్ కోకన్వీనర్ కొంత శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు లీగల రాంమోహన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంకోటి, మహిపాల్, రాంనర్సింహారెడ్డి, రాజు నాయక్, లక్పతి నాయక్, ఆకుల క్రాంతి, నిర్మాణ కమిటీ చైర్మన్ సబావత్ రమేష్, అర్చకుడు రమేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.